మంచిని బుద్ధి

అప్పుగా పుచ్చుకున్న పాతికరూపాయలూ తిరిగి అప్పారావుకి యివ్వనేలేదు. పాపం—అర్నెల్లు గడిచిపోయింది. అప్పారావు ముఖం చూడ్డానికి సిగ్గనిపిస్తోంది వీరేశుకి. ఇంతలోనే అప్పారావుకి మంచు కొచ్చింది. అప్పారావు కలుగురిచేత మంచి అనిపించుకున్నాడు. ఆ మంచివాడికి రాదగిన కష్టం కొచ్చింది. కొడుకుండీ ఉడికీ చేరికి సారికిపడబ్బు అంకించు కొని తిప్పకాయలా దేశాలు పట్టిపోవడం అప్పారావుకి తీరని దిగులు కలిగించింది. అప్పారావు కొడుకు ఈసారి ఓ పంద పట్టుకుపోయి— ఎనిమిది మాసాలాయి— కనిపించలేదు. అప్పారావుకి కొడుకు ఇచ్చాక్షు కనిపించక పోవడం నిరాశ కలిగించింది. ఇదివరలో ఒక నెలా పదిహేనురోజులూ తిరిగి తిరిగి ఇల్లు చేరేవాడు.

అప్పారావు మంచానపడ్డాడు. ఉపచర్యలు చేసేవాళ్లు ఎవరూ లేరు. అప్పారావుదగ్గిర మిగిలిన డబ్బూ దస్కం అప్పుగానూ పాసంగానూ చేజిక్కించుకున్న వాళ్లెవరూ యిప్పుడు ఆ యిరుపార్శ్వాల చేరడం మానేశారు.

వీరేశుకూడా అప్పారావుదగ్గిర పాతికా తీసుకొని అర్నెల్లయి పోయింది. వీరేశుకి ఖర్చులు జాస్తీగా ఉంటాయి. ఖర్చులు అదుపులో పెట్టుకోవడం అతడికి చేతగాని పని. నిత్యం బీడీ, టీ, చీట్లపేకకి ఎలా లేదన్నా రెండు రూపాయలూ ఖర్చయిపోతాయి. ఆదివారమైనా తాడితోటకెళ్లి ఒకటిన్నర గ్లాసు చేసుకోపోతే ఏదోలావుంటుంది. ఇకసుకొత్తరకం ఫేషను ఒచ్చినా, కనీసంగా జులాచ్చినా చుక్కమ్మపక్క చేరటప్పటికి ఫెబుతూనే వుంటుంది. వీరేశుకి ఎలా డబ్బువొస్తుందో ఎవరికీ తెలీదు. 'ఎంగుకురా అలా డబ్బు తగలేస్తావ్' అంటే 'కరుసు సేసీ పోడికెల్రా డబ్బొస్తాది' అంటాడు. అప్పులు చేసాడు. తిర్చేస్తాడు. అప్పారావు దగ్గిరకూడా ఇదివరకు పుచ్చుకోవడం, ఇచ్చెయ్యడం జరుగుతూండేది. అప్పారావుదగ్గిర ఈ సారి ఏ ముహూర్తాన్ని తీసుకొన్నాడో గాని అర్నెల్లయినా తీర్చడం పడకుండా వుంది. అప్పారావు అంత మంచివాడు గనుకనే ఏమీ తొందర చెయ్యలేదని వీరేశుకి తెలుసును. ఒక్కసారి కావుస్తు అప్పారావు అన్నాడు 'ఈ రేనూ జలపాలు తిగ్గించరా' అని. వీరేశు 'ఫరవాలేదురా' అన్నాడు. అప్పారావు 'కాదురా చేతులో డబ్బు కరుసయి పోతుంటే అప్పులెలా తీరుస్తా వేంట్రా' అన్నాడు. వీరేశు అసహనంగా 'నా కొడుకు పెద్దలాటు పిర్కు పిరా. పిసం కడిపిపోతే సరా! యెత్తిపుకోడం కష్టం అయిపోద్దా' అన్నాడు. కాని జాలిగుండీ అప్పారావు

కన్నసామి

కాకి తీర్చడమే జరక్కుండాపోతుంది. అప్పారావు మంచాన పడ్డాడని తెలిసి వీరేశుకి నురికొంచెం జాలివేసింది. అప్పారావుకి కొడుకు తిరిగివస్తే కొంచెం కులాసాచిక్కుతుందేమో అనిపించింది. కాని ఆ అదృష్టం లేదు. అప్పారావు తన కొడుకుని చెయిపట్టుకుచేసి పెండిపాణ్ణి చేశాడు. కొడుకు పట్టిరగావుంటే కొంత తృప్తి కొంత కాళ్ళకలుగుతున్నాయి. ఇప్పుడు మూర్ఛపోవడంతో అప్పారావు మనోవ్యథ మంతం ఎక్కువయింది. అప్పారావు రోజులు లెక్కపెడుతున్నాడు.

వీరేశు చుక్కమ్మతో అన్నాడు: 'అప్పారావు సంగతి మనకే పాపం. ఆ మూర్ఖుడు ఇంటికి తగలడితేయేం? తండ్రి పేణం మనకు ఎలా తల్లడిల్లిపోతుందో' అని.

'నువ్వెలాగే అంటావుగాని ఆడొస్తే ఈ అప్పులుచ్చుకున్నోళ్ళ పనేం పట్టేశెల్తాం గడియో, గంటో అన్నటున్నాడు అప్పా

'దిగులు మనసు'

కాపాడ కృష్ణ

★ మణిసిబుద్ధి ★

రావు. యువుళ్ళ కష్టం తిచ్చివాడో లేలు. ఇప్పుడు ఆడు కాస్తా గుటుకుక్కుంటే, కొడుకొచ్చినా, చెమ్మడేపు డొచ్చినా ఆ యుప్పులు రాబట్టకోలేడు. అంచేత అప్పారావు జూమ్మిద్దున్నతసేపూ ఆడికొడుకు కాగూడదనే అప్పులుచ్చుగున్నోళ్ళ కోరిక' అన్నది చుక్కమ్మ.

వీరేశుకి చెడ్డకోపం వచ్చింది. "ఓసి ఆళ్ళ ప్రేలు పుచ్చిపోను. వీటే ఆ యెదవ అలోచను! ఆడు సచ్చిపాటికేనా కొడుకుని కూసుకోవాలని కోడంటే మనంకోరాల్సింది. కాకిలుమాటేంటే. ఈయేల కాపోతే రేపు తీరుతూడం అయిపోద్దిగాని. అబ్బా రెండు కంటూ వానికి." వీరేశుమాటల్ని ఎత్తిపొడిచి పట్టు చుక్కమ్మ, "ఓ గొప్ప కాయం. అప్పారావు మంచితనంజూసుకొని ఎందర్రా ఆడ్ని అల్లబెట్టిరారు! నాకు తెల్దటి?" అన్నది. వీరేశుకు ఈ సంభాషణ రుచించ లేదు.

వీరేశుకి అప్పారావునిడూజాలనిపించింది. కాని అప్పారావుకి తనివ్వవలసిన కాకి పాతికరూపాయలూ బగ్గిరుంటే బాగుండు ననుకున్నాడు. అని పట్టుకొనివెళ్ళి చూసి నప్పుడే తనకి తృప్తి. కాని వీరేశుకి జేబులో చిల్లరడబ్బులు తప్ప అటూ ఇటూ ఎక్కడా డబ్బు జతపడే ఉపాయం కనిపించలేదు. చుక్కమ్మని అడిగాడు. చుక్కమ్మ తిరిగి తీవాలేసింది: 'నీకు తెలీని డబ్బు వాడగ్గి రెక్కడుంటాదిరా' అని.

వీరేశునికి డబ్బు దొరకలేదు. కాని అప్పారావుని చూజాలని పట్టుదల పొచ్చింది. ఇయలుజేశాడు. అప్పారావు మంచంమీద పైచక్యం లేపట్టు పడుంన్నాడు. తెలివి లేటా దేవిలేదు. ఎవ్వరూ పగిరలేదు. అప్పారావుకి మూరం చుట్టాల పిల్ల యెవళ్ళో అప్పుజేపచ్చి కాఫీతాగించి వెళ్ళింది మళ్లా వస్తానని.

వీరేశు మాట్లాడించాడు, కాని అప్పారావు పలకలేదు. అతడికి ఒంటిమీద స్మృతి లేదు. వీరేశు అప్పారావు భుజంమీద చెయ్యి వేశాడు. అప్పారావు తిరిగైనా చూడలేదు. తల తనవైపు తిప్పకున్నాడు వీరేశు. అప్పారావు కళ్లు నిర్జీగా దిక్కులు చూసున్నాయి. వీరేశు మాట్లాడించాడు. కాని అప్పారావు మైకంలో ఉన్నాడు. ఏమీ అర్థంకాలేదు. ఏదేదో మాట్లాడాడు, నిద్రలో పలవరించి నట్లు.

"పుర్రోడు మరి కనబడ్డు. నామీద కోపపెంచ్చింది లేరా," అంటున్నాడు. వీరేశు అడిగాడు మందు పుచ్చుకుంటున్నాడేమో నని. సమాధానం రాలేదు. అయినా మందు కొనడానికి డబ్బు ఎక్కడిదీ? అప్పారావుకి డబ్బున్నా అదెక్కడుందో పైవాళ్లికెలా తెలుస్తుంది? అప్పారావు డబ్బు - అవును అప్పారావుకి కాస్తా కూసో ఉంటే ఉంటుంది! ఎక్కడో దాచిఉంటాడు - ఎక్కడ దాచాడో? - ఛీ ఛీ తనకేదో అనవసర మైన అలోచనలు. గడియకో, గంటకో వచ్చి పోయే అప్పారావు పాపం! - వాడిని తను మోసం చెయ్యడమేంటి? అనుకున్నాడు వీరేశు. కాని వీరేశులో ఏదో అణిగిపోయి వున్న భావన పైకి ఉబికింది. 'పాపం. తెలివి లేటా లేదు. అంతా మరచిపోయేడు. డబ్బు పస్కం లెక్కా డొక్కా అంతా మరచి పోయాడు.' ఈమాటతో చాలాసార్లు తలలో తిరుగుతున్నాయి. అదిని భావనని సంతృప్తి పరిచాయి.

* * *

"అప్పారావు పెపంచక మంతా మరిచి పోవాడు. ఆడికిప్పుడు ఏదీ గేపకం లేదు. డబ్బూ పస్కం. లెక్కా డొక్కా అంతా మరచిపోవాడు" అన్నాడు వీరేశు - నీళ్ళ కడవతో అడుగు పెట్టిన చుక్కమ్మతో. చుక్కమ్మ అద్దంముందు నిలబడి తలమీద నుంచి నుదురుమీదకు జారుతున్న నీటిబొట్లు తుడుచుకుంటూ "ఆ మాటకేంగాని యీ రేనూ - ఆడి కొడుకొచ్చినాడ్రా" అన్నది.

"అరి తస్సాదియ్యా. ఆడెప్పుడు దిగబడాడే" అన్నాడు వీరేశు ఆశ్చర్యంగా.

"ఆడటి గురవయ్య కొండ్రుమీంచి అడ్డుగా లగెత్తుకొస్తుంటే" చుక్కమ్మ అంటున్నదే కాని అప్పారావు కొడుకు రావడం వీరేశు కిప్పుడు అంత యిష్టంగా లేదని గ్రహించింది. "పుర్రోడొచ్చాడు గనక అప్పారావు పేణం సుకంగా నే యెళ్లిపోద్ది" అన్నది చుక్కమ్మ. "సచ్చిటప్పుడు యెవురుండి మా త్తిరం యేటి సేతాలే" అన్నాడు వీరేశు. చుక్కమ్మ మరి సంభాషణ పెంచలేదు.

ఇంతలో అప్పారావు చచ్చిపోయాడన్న వార్త వాడంతా పాకిపోయింది. వీరేశు "సచ్చిపోయినాలే" అన్నాడు. చుక్కమ్మ "పాపం" అన్నది. ఆ మధ్యాహ్నం అప్పారావు కొడుకు వీరేశు దగిరకొచ్చి యేడ్చాడు. తను తిరుగుబోతు కావడం వల్ల తండ్రి చచ్చిపోయాడని పశ్చాత్తాపంతో ఘోరున యేడిచాడు. 'సచ్చిపోయినప్పుడేటేనా పెప్పివాడంట్రా మీ అయ్య!' అన్నాడు వీరేశు పీదారుస్తున్న ఘోరణిలో. "అంతిఅదురుష్టంకూడా నాకూపుతిప్పించి పీ మాటా పలుకూ పుంటేగదంట్రా. ఏదీ మనసులో పెటుకున్నాడో," అన్నాడు అప్పారావు కొడుకు.

వీరేశు తాపీగా నిట్టూరుస్తూ, 'ఆడికేట్రా మూరాలు. నువ్విగారింపకు', అన్నాడు అప్పారావు కొడుకు కొంతసేపు కష్టసుఖం చెప్పుకొని "మా అయ్య మంచోడు కనక ఎవళ్లేంఅడిగినా యిచ్చిపోడు. యాడెంత ఉచ్చుకున్నాడో లెల్దు. ఇప్పుడిదం చెయ్యాలన్నా కాని నేదు. ఆడికి రావల్సిన డబ్బుసంగతి నీ కేటేనా తెలిసుసింతి నదుపాయం చెయ్యి ఈరేనూ." అన్నాడు కాస్త అటూ ఇటూ అర్థంకాక్టట్టు. "అబ్బె. తల్లితోడు. నా జలమలో నేను మీ అయ్యదగ్గిర కానీ ఉచ్చుకోలేదు పోనీ పాయం సేద్దామన్నా వాడగ్గిర ఇప్పుడు సిల్లిగవ్వ నేదురా," అన్నాడు వీరేశు. చుక్కమ్మ అక్కడ నిలబడ్డం చూసి కుండాసు. అప్పారావు కొడుకు గడ్డిపరకలు చుంచుకుంటూ నేలను చూసున్నాడు.

"అవుసరం వొస్తేమణిసిబుద్ధి తేలిపోద్దిరా" అని గొణుక్కుంటూ చుక్కమ్మ పీర్ల కడవతో బయలుదేరింది. ★

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన అర్హతనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పువ్వు పేరున్నూ, మీరు వ్రాయండి తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా రాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీలగాయతు12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, మీ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము వెంటలగు వానినిగురించి స్పష్టముగా మూసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోటో మీకు తృప్తిగా నుండనియెడల పెకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.